శ్రీ శంకరాచార్య విరచిత

శ్రీరస్తు


కళ్యాణవృష్టి స్తవం (పంచదశి స్తోత్రం)

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute
Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కల్యాణవృష్టి స్తవః - భావార్థముతో -

01. కళ్యాణవృష్టిభిరివామృతపూరితాభి-
ర్లక్ష్మీస్వయంవరణమఙ్గలదీపికాభిః।
సేవాభిరమ్బ తవ పాదసరోజమూలే
నాకారి కిం మనసి భాగ్యవతాం జనానామ్॥

కళ్యాణములను వర్షించునవీ, అమృతముతోనిండినవీ, లక్ష్మి స్వయంగా ప్రాప్తించునట్టి మంగళములను చూపించునవీ, అగు నీ పాదపద్మముల సేవలచే భాగ్యవంతులైన జనులయొక్క మనస్సు నందు ఏమేమి కల్పింపబడలేదు?

అమ్మా! అమృత ధారలను స్రవించే పద్మములవంటి, లక్ష్మీదేవి వివాహములో వెలిగించినట్లు భావింపబడే నీ పాదములను సేవించే అదృష్టవంతులకు కోరికలంటూ ఉంటాయా?

- - - === - - -

02. ఏతావదేవ జనని స్పృహణీయమాస్తే
త్వద్వన్దనేషు సలిలస్థగితే చ నేత్రే।
సాన్నిధ్యముద్యదరుణాయుతసోదరస్య
త్వద్విగ్రహస్య పరయా సుధయాప్లుతస్య॥

ఓ తల్లీ! నిన్ను నమస్కరించునపుడు కన్నులు ఆనందబాష్పములతో నిండుగాక. పదివేల సూర్యుల సమానమైనదీ. అమృతముతో నిండునదీ అగు నీ దివ్య స్వరూపము యొక్క సాన్నిధ్యము కలుగక. ఇది మాత్రమే నా కోరిక.

తల్లీ! నిన్ను నేను ప్రార్థిస్తుండగా, నా నేత్రములు ఆనంద బాష్పాలతో నిండిపోగా, పూర్తిగా వికసించి. సంతోషమనే మధువుతో నిండిన పద్మము వంటి నీ రూపము నా ఎదుట నిలిచింది. రెండూ మధురానుభూతులే కదా తల్లీ.

Kiron Type Institute
Kiron Type Institute

- - - === - - -

03. ఈశాత్వనామకలుషాః కతి వా న సన్తి
బ్రహ్మాదయః ప్రతిభవం ప్రలయాభిభూతాః।
ఏకః స ఏవ జనని స్థిరసిద్ధిరాస్తే
యః పాదయోస్తవ సకృత్ప్రణతిం కరోతి॥

ఈశ్వరుడు అను పేరును కలుషితము చేయుచూ ప్రతి జన్మము నందును వినాశమును పొందు బ్రహ్మ మొదలగు దేవతలెందరు లేరు? నీ పాదములకు ఒక్కసారి ఎవడు నమస్కరించునో ఓ జననీ! వాడే స్థిరమైన సిద్ధిని పొందగలడు.

అమ్మా! ఎంతో మంది దేవీ దేవతలు ప్రళయాంత జల సృష్టిలో కలిసిపోగా, ఒకసారి నీ పాదపద్మములపై పడి శరణువేడినవారు, ఎటువంటి వినాశనమునకు లోను కాకుండా ఉండిపోతారు.

- - - === - - -

04. లబ్ధ్వా సకృత్త్రిపురసున్దరి తావకీనం
కారుణ్యకన్దలితకాన్తిభరం కటాక్షమ్।
కన్దర్పకోటిసుభగాస్త్వయి భక్తిభాజః
సంమోహయన్తి తరుణీర్భువనత్రయేఽపి॥

ఓ త్రిపురసుందరీ! కారుణ్యముతో నిండినదీ, కాంతివంతమైనదీ, అగు నీ కటాక్షమును ఒక్కసారి పొంది నీ భక్తులు కోటి మన్మథసమానులై, ముల్లోకములందలి యువతులను సమ్మోహ పరుచు చున్నారు.

త్రైలోక్య సుందరివైన ఓ మాతా, కనీసం ఒక్కసారి నీ క్రీగంటి దయారస దృక్కులు భక్తుల మీద పడినా, వారు మన్మధునివలె, యౌవనములో ఉన్న వారినందరినీ ఆకర్షించ గలుగుతారు.

- - - === - - -

05. హ్రీంకారమేవ తవ నామ గృణన్తి వేదా
మాతస్త్రికోణనిలయే త్రిపురే త్రినేత్రే।
త్వత్సంస్మృతౌ యమభటాభిభవం విహాయ
దీవ్యన్తి నన్దనవనే సహ లోకపాలైః॥

త్రికోణము నందు నివసించు ఓ తల్లీ! త్రిపురసుందరీ! మూడు కన్నులున్నదానా! నీ నామమగు హ్రీంకారమునే వేదములు వర్ణించుచున్నవి. నీ భక్తులు నిన్ను స్మరించుచూ యమభటుల పరాభవమును వదలి నందనవనము నందు లోకపాలులతో క్రీడించు చున్నారు.

త్రికోణస్థితయైన ఓ మాతా, స్థూల, సూక్ష్మ, కారణ శరీరములో వసించి, త్రినేత్రవై, హ్రీంకార రూపిణిగా వేదములచే కీర్తింపబడుతూ, నీ భక్తులకు యమభటుల భయమును తొలగింపచేసి, నీ సాన్నిధ్యాన్ని ప్రసాదిస్తావు.

- - - === - - -

06. హన్తుః పురామధిగలం పరిపీయమానః
క్రూరః కథం న భవితా గరలస్యవేగః।
నాశ్వాసనాయ యది మాతరిదం తవార్ధం
దేవస్య శశ్వదమృతాప్లుతశీతలస్య॥

ఓ తల్లీ! అమృతముతో తడిసి చల్లనైన నీ దేహము పరమేశ్వరుని అర్ధశరీరమై తాపమును చల్లార్చనిచో త్రిపురాంతకుడగు శివుడు కంఠము నిండుగా త్రాగిన గరళము యొక్క తీవ్రత ఎంత క్రూరముగా ఉండేదో కదా!

అమ్మా, ఈశ్వరుడు సేవించిన గరళము ఆయన కంఠము దగ్గర ఆగిపోయిందంటే అది నీ కారుణ్యమే. అమృత రసముతో నిండిన నీవు శివుని అర్ధ శరీరమును ఆక్రమించడం వలన ఆయన ఎల్లప్పుడు చల్లగా ఉండి, తన భక్తులను చల్లగా చూస్తాడు.
- - - === - - -

07. సర్వజ్ఞతాం సదసి వాక్పటుతాం ప్రసూతే
దేవి త్వదఙ్ఘ్రిసరసీరుహయోః ప్రణామః।
కిం చ స్ఫురన్మకుటముజ్జ్వలమాతపత్రం
ద్వే చామరే చ మహతీం వసుధాం దదాతి॥

ఓ దేవీ! నీ పాదపద్మములకు చేసిన నమస్కారము సర్వజ్ఞత్వమును, సభలలో వాక్పాటవమును కలిగించును. అంతేకాక మెరుస్తున్న కిరీటమును, ఉజ్జ్వలమైన తెల్లని గొడుగును, రెండు పక్కల వింజామరలను, విశాలమైన భూమిని (రాజ్యాధికారమును) ఇచ్చును.

నీ పాద పద్మములకు ఒక్కసారి నమస్కరించిన వారికి సకల జ్ఞానాన్ని, అమోఘమైన వాక్పటిమను ప్రసాదిస్తావు. అవి వారికి రాజ కిరీటమును, సార్వభౌమత్వాధికారాన్ని కలిగిస్తాయి.

- - - === - - -

08. కల్పద్రుమైరభిమతప్రతిపాదనేషు
కారుణ్యవారిధిభిరమ్బ భవత్కటాక్షైః।
ఆలోకయ త్రిపురసున్దరి మామనాథం
త్వయ్యేవ భక్తిభరితం త్వయి బద్ధతృష్ణమ్॥

ఓ తల్లీ! త్రిపురసుందరీ! కోరికలు తీర్చు కల్ప వృక్షములు, కరుణా సముద్రములు అగు నీ కటాక్షములతో అనాథయైన, నీ యందు భక్తిగల, నీ పై ఆశలు పెట్టుకున్న నన్ను చూడుము.

మూడు లోకములలోనూ సౌందర్యవతివైన ఓ జగన్మాతా! నీ కంటి కొనలనుండి ప్రసరించే చూపులు దయా సముద్రములు. కోరికలను తీర్చే కల్పవృక్షమువంటి నీ దివ్య దృక్కులతో, నీ యందు అపారమైన ప్రేమను, భక్తిని కలిగిన ఈ అనాధను చూసి కరుణించు తల్లీ.

- - - === - - -

09. హన్తేతరేష్వపి మనాంసి నిధాయ చాన్యే
భక్తిం వహన్తి కిల పామరదైవతేషు।
త్వామేవ దేవి మనసా సమనుస్మరామి
త్వామేవ నౌమి శరణం జనని త్వమేవ॥

అన్య మానవులు - ఇతరులైన చిన్న దేవతలపై మనస్సుల నుంచి భక్తిని పెంపొందించు కొనుచున్నారు. ఓ దేవీ! నేను మనస్సుతో నిన్నే స్మరించు చున్నాను. నిన్నే నమస్కరించు చున్నాను. ఓ తల్లీ! నీవే శరణము.

సాధారణ మనుజులు తమ మనసును తాత్కాలిక వాంఛలకోసం, సాధారణ దేవీ దేవతల పైన మనసును కేంద్రీకరిస్తారు. కానీ నేను నీ పాదములపైనే మనసును కేంద్రీకరిస్తాను. ఎందుకంటే నీవే కదా నాకు రక్షణ తల్లీ.

- - - === - - -

10. లక్ష్యేషు సత్స్వపి కటాక్షనిరీక్షణానా-
మాలోకయ త్రిపురసున్దరి మాం కదాచిత్।
నూనం మయా తు సదృశః కరుణైకపాత్రం
జాతో జనిష్యతి జనో న చ జాయతే వా॥

ఓ త్రిపురసుందరీ! నీ కటాక్షవీక్షణములకు గమ్యస్థానములు ఎన్ని ఉన్ననూ, నన్ను ఒక్కసారి చూడుము. నాతో సమానముగా దయచూప దగినవాడు పుట్టలేదు, పుట్టబోడు, పుట్టుట లేదు.

ఓ త్రైలోక్యసుందరీ! నీవు నీ కనులతో ఈ విశాల విశ్వములోని ఎంతమందినో వీక్షిస్తుంటావు. ఆ చూసే క్రమములో, కనీసం ఒక్కసారి నీ దృష్టిని నాపై సారించు. ఎందుకంటే, నా లాగా నీ ఆశీస్సులకు పాత్రుడైనవాడు వేరొకడు ఇదివరలో లేడు. ఇప్పుడూ లేడు. ఇక ముందు ఉండడు.

- - - === - - -

11. హ్రీంహ్రీమితి ప్రతిదినం జపతాం తవాఖ్యాం
కిం నామ దుర్లభమిహత్రిపురాధివాసే।
మాలాకిరీటమదవారణమాననీయా
తాన్సేవతే వసుమతీ స్వయమేవ లక్ష్మీః॥

ఓ త్రిపురసుందరీ! " హ్రీం " " హ్రీం " అని ప్రతిదినమూ జపించు వారికి లభించనిది ఈ లోకములో ఏమి కలదు. పుష్పమాల, కిరీటము, మదపు టేనుగులతో విరాజిల్లు భూదేవి, శ్రీదేవి స్వయముగనే వారిని సేవించును.

త్రిపురములలో వసించు ఓ జననీ! -హ్రీం, హ్రీం- అనే శబ్దమును నిత్యము స్మరించేవారికి, అసాధ్యమైనది ఏమైనా ఉన్నదా? అటువంటివారు కిరీటము, పూల హారముల మాన్యతను పొందుటయే గాక స్వయముగా వారికి భూదేవి, లక్ష్మిదేవీ వశులౌతారు.

– – – === – – –

12. సమ్పత్కరాణి సకలేన్ద్రియనన్దనాని
సామ్రాజ్యదాననిరతాని సరోరుహాక్షి!
త్వద్వన్దనాని దురితాహరణోద్యతాని
మామేవ మాతరనిశం కలయన్తు నాన్యమ్॥

పద్మములవంటి కన్నులు కల ఓ త్రిపురసుందరీ! నీకు చేయు వందనములు సంపదలను కలిగించును. ఇంద్రియములన్నిటికీ సంతోషము నిచ్చును. సామ్రాజ్యముల నిచ్చును. పాపములను తొలగించును. ఓ తల్లీ! నీ నమస్కార ఫలితము ఎల్లప్పుడు నన్ను పొందుగాక.

పద్మరేకులవంటి నేత్రములు కలిగిన ఓ తల్లీ, ఐశ్వర్య ప్రదాయినివై, శరీరములోని అన్ని అంగములకు శాంతిప్రదాతవై, రాజ్యాధికారప్రదాతవై, కష్టములను పారద్రోలే మాతా, నిన్ను ఎల్లప్పుడూ ప్రార్థిస్తాను.

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

13. కల్పోపసంహృతిషు కల్పితతాణ్డవస్య
దేవస్య ఖణ్డపరశోః పరభైరవస్య।
పాశాఙ్కుశైక్షవశరాసనపుష్పబాణా
సా సాక్షిణీ విజయతే తవ మూర్తిరేకా॥

ఓ త్రిపురసుందరీ! ప్రళయ కాలము నందు తాండవము చేయుచూ గండ్రగొడ్డలిని చేపట్టిన పరమేశ్వరునకు సాక్షిగా పాశము - అంకుశము - చెరకు విల్లు - పుష్ప బాణములను ధరించిన నీ స్వరూప మొక్కటే నిలబడు చున్నది.

తన హస్తములలో మునుగోడు, పాశమును, చెరకు వింటిని, పుష్ప బాణములను ధరించి, ప్రళయకాలములో శివతాండవమునకు ప్రత్యక్ష సాక్షియై, శివుని భైరవునిగా తిలకించే మాతకు నమస్కరిస్తున్నాను.

- - - === - - -

14. లగ్నం సదా భవతు మాతరిదం తవార్ధం
తేజః పరం బహులకుఙ్కుమ పఙ్కశోణమ్।
భాస్వత్కిరీటమమృతాంశుకలావతంసం
మధ్యే త్రికోణనిలయం పరమామృతార్ద్రమ్॥

అమ్మా! తేజోవంతమైనదీ, కుంకుమతో ఎర్రనైనదీ, ప్రకాశించు కిరీటమును ధరించినదీ, చంద్రకళను తలపై అలంకరించుకున్నదీ, త్రికోణము యొక్క మధ్యలో నున్నదీ, అమృతముతో తడిసినదీ, అగు నీ అర్ధ శరీరము ఎల్లప్పుడు నా మనస్సు నందు లగ్నముగు గాక.

అమ్మా! నా మనసు ఎల్లప్పుడూ, శివుని అర్ధశరీరిణివై, బాహుల పుష్పములవలె ఎర్రనై, కాషాయవర్ణ మిశ్రితమై, చంద్రరేఖను కలిగిన కిరీటమును ధరించి, త్రికోణములో స్థితురాలై, ఆనందప్రదాయిని వయిన నీపై కేంద్రీకరింపబడును గాక.

- - - === - - -

Kiron Type Institute

15. హ్రీంకారమేవ తవ నామ తదేవ రూపం
త్వన్నామ దుర్లభమిహ త్రిపురే గృణన్తి।
త్వత్తేజసా పరిణతం వియదాదిభూతం
సౌఖ్యం తనోతి సరసీరుహసమ్భవాదేః॥

ఓ త్రిపురసుందరీ! " హ్రీం " కారమే నీ పేరు. నీ రూపము. అది దుర్లభమైనదని చెప్పుచుందురు. ఏ తేజస్సుచే ఏర్పడిన ఆకాశము మొదలగు పంచభూత సముదాయము, బ్రహ్మ మొదలగు సమస్త జీవరాశికి సుఖమును కల్గించు చున్నది.

జగన్మాతా! హ్రీంకారమే నీ నామము. నీ స్వరూపము. నీ భక్తులు ఎల్లప్పుడు పరమ దుర్లభమైన నీ నామమునే స్మరిస్తారు. నీ రూపమునే దర్శిస్తారు. నీ నుండి ఉద్భవించిన పంచభూతములు వారికి కష్టరహితమైన జీవితాన్ని ప్రసాదిస్తాయి.

- - - === - - -

16. హ్రీంకారత్రయసమ్పుటేన మహతా మన్త్రేణ సన్దీపితం
స్తోత్రం యః ప్రతివాసరం తవ పురో మాతర్జపేన్మన్త్రవిత్।
తస్య క్షోణిభుజో భవన్తి వశగా లక్ష్మీశ్చిరస్థాయినీ
వాణీ నిర్మలసూక్తిభారభరితా జాగర్తి దీర్ఘం వయః॥

ఓ తల్లీ! మూడు " హ్రీం " కారములతో సంపుటితమైన మహా మంత్రముతో వెలుగొందుచున్న ఈ స్తోత్రమును ప్రతిరోజూ నీ ముందు నిలబడి ఏ మంత్రవేత్త జపించునో అతనికి రాజులెల్లరు వశులగుదురు. లక్ష్మి చిరస్థాయిగా నుండును. నిర్మలమైన సూక్తులతో నిండిన సరస్వతి ప్రసన్నురాలగును. చిరాయువు కలుగును.

హ్రీంకార త్రయ సంపుటమైన ఈ స్తోత్రమును నీ ముందు కూర్చుని ప్రతి రోజు ఎవరు పఠిస్తారో, రాజు వారికి వశుడౌతాడు. దీర్ఘకాలం ధనప్రాప్తి కలుగుతుంది. జ్ఞాన సరస్వతీదేవి బుద్ధిని, వాక్పటిమను, దీర్ఘాయుస్సును ప్రసాదించి ఆశీర్వదిస్తుంది.

- - - === - - -

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యస్య శ్రీగోవిన్ద భగవత్పూజ్యపాద శిష్యస్య
శ్రీమచ్ఛఙ్కరభగవతః కృతౌ కళ్యాణవృష్టిస్తవం సంపూర్ణః ॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్